- భారతీయులకు థాయ్‌లాండ్‌లో వీసా ఫ్రీ ఎంట్రీ
- కువైట్‌లో 12 వేల మంది ప్రవాసీయులపై వేటు
- ఇక వైద్యులకు విశిష్ట గుర్తింపు సంఖ్య
- విపక్ష నేతల ఫోన్లు హ్యాక్!.. యాపిల్ సందేశాలు
- 2030 నాటికి ఆకలి లేని భారత్ కష్టమే!

-లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





బుధవారం WEDNESDAY 1.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12 +4+16/12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 147 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

బుధవారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 5-45. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి రాత్రి 9-19 వరకు. నక్షత్రం: మృగశిర తెల్లవారుజామున 4-36 వరకు. వర్జ్యం: ఉదయం 9-43 నుంచి ఉదయం 11-22 వరకు. రాహుకాలం: పగలు 11-59 నుంచి పగలు 1-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-36 నుంచి పగలు 12-22 వరకు. అమృతకాలం: రాత్రి 7-34 నుంచి రాత్రి 9-12 వరకు. సంకష్టహర చతుర్థి, చంద్రోదయం రాత్రి 8-40.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




నల్లగొండ జిల్లా దేవరకొండలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు అశేషంగా తరలివచ్చిన ప్రజలు.. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

# తెలంగాణ రైతులు మొనగాళ్లు

- రికార్డుస్థాయి పంటతో కేసీఆర్ కల నిజం చేసిండ్రు
- ఏటా మూడు కోట్ల టన్నుల ధాన్యం పండిస్తున్నరు
- ప్రాజెక్టులన్నీ పూర్తయితే 4 కోట్ల టన్నుల ఉత్పత్తి
- బీఆర్‌ఎస్ పాలనలో కరువు లేదు, కర్ఫ్యూ లేదు
- ప్రజల కోసం పోరాడేది గులాబీ జెండా ఒక్కటే
- 3 గంటల కరెంటు అన్నోళ్లకు బుద్ధి చెప్పాలి
- ధరణి తీసేస్తే కైలాసంలో పెద్దపాము మింగినట్టే
- అభ్యర్థులతోపాటు పార్టీల వైఖరిని గమనించాలి
- కాంగ్రెస్‌లో డజనుమందికిపైగా ముఖ్యమంత్రులు
- డిండిని ఆపిన పాపం కాంగ్రెస్‌దే: సీఎం కేసీఆర్

› 2

*కేసీఆర్ కలను నిజం చేసిన మొగోళ్లు, మొన గాళ్లు తెలంగాణ రైతులు అని సగర్వంగా చెప్తున్న. రైతుబంధు దుబారా అని, వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు అని, ధరణిని తీసేస్తామని చెప్తున్న ప్రతిపక్షాలకు బుద్ధివచ్చేలా ఓటేయాలి. ఓట్లు గుద్దితే పోలింగ్ బాక్సులు పలగాలె.*

*-ముఖ్యమంత్రి కేసీఆర్*

# మన రైతులు బిచ్చగాళ్లా?

## మరోసారి కాంగ్రెస్ నేత రేవంత్ అహంకారం

## రైతుబంధుతో కేసీఆర్ 10వేలు బిచ్చమేస్తుండు!

- రాహుల్ గాంధీ సమక్షంలో కించపరిచే వ్యాఖ్య
- అది బిచ్చమైతే మీరెందుకు గ్యారెంటీల్లో పెట్టారు?
- రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణ రైతాంగం ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): రైతుబంధు బిచ్చమట..! ఈ దురహంకార వ్యాఖ్యలు చేసింది మరెవరో కాదు.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి. ఆయన ఉద్దేశంలో రైతుబంధు బిచ్చమైతే.. రైతుబంధు తీసుకునే రైతులను బిచ్చగాళ్లుగా పరిగణిస్తున్నట్టు కనిపిస్తున్నది. మంగళవారం కొల్లాపూర్ బహిరంగసభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'రైతుబంధు కింద రైతులకు సీఎం కేసీఆర్ రూ. 10 వేలు బిచ్చమేస్తే.. మేము ఆత్మగౌరవం నిలబెట్టడానికి రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తాం' అంటూ రైతులను అవమానించేలా మాట్లాడారు. రైతుబంధును ఆయన బిచ్చంతో పోల్చితే.. రైతులను బిచ్చగాళ్లుగా భావించినట్టేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణ రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. రైతుబంధు బిచ్చమైనప్పుడు.. మీరెందుకు ఆ పథకాన్ని కాపీ కొట్టి రైతుభరోసా పేరుతో గ్యారెంటీ ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రైతులపై, వ్యవసాయంపై విషం కక్కడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మొన్న ఇదే రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని అన్నారు. రైతుబంధును ఆపేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఇటీవల లేఖ రాసింది. రైతుబంధు దుబారా ఖర్చు అని ఆ పార్టీ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్‌రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు చేశారు. రైతుబంధును పుట్టించిందే › 3వ పేజీలో



తెలంగాణభవన్‌లో మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రాంపుల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్టీ అధినేత, సీఎం కేసీఆర్

# ప్రభాకర్‌రెడ్డి ప్రాణాలు తీయాలనుకున్నరు

- దేవుడి దయవల్ల అపాయం తప్పింది.. ఈ తరహా దాడులు గతంలో ఎన్నడూ చూడలేదు › 3
- ప్రతీప శక్తులకు ఎన్నికల ఫలితాలతోనే బుద్ధి చెప్పాలి.. ఓటుతో వారి చెంపఛెళ్లుమనిపించాలి
- పాత, కొత్త తేడా లేకుండా ముందుకు సాగాలి.. ఐక్యతకు సంకేతం గులాబీ సైన్యం: సీఎం కేసీఆర్
- ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ మంత్రి నాగం, ఎమ్మెల్యే విష్ణువర్ధన్

## కేసీఆర్ సర్కారు ప్రోద్బలం

# అతివకు అందలం

## తెలంగాణలోని ఎంఎస్‌ఎంఈల్లో 40 శాతం ఓనర్లు మహిళలే

- యావత్తు దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానం
- జాతీయ సగటుతో పోలిస్తే డబుల్
- వీహబ్, ఎఫ్‌ఎల్‌వోతో అద్భుత ఫలితాలు
- జాబితాలో అట్టడుగున కాంగ్రెస్ పాలిత కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్,
- బీజేపీ పాలిత గుజరాత్, యూపీదీ అదే పరిస్థితి.. ఐఐపీ సర్వేలో వెల్లడి › 4

*ఆకాశంలో సగం కాదు.. 'ఆమె'నే ఆకాశం!*
*అవకాశాల్లో సగం కాదు.. 'ఆమె'దే అగ్రభాగం!*

*దీనినే చేతల్లో చూపుతున్నది తెలంగాణ. కేసీఆర్ పాలనలో అతివలు పారిశ్రామిక వేత్తలుగా మారుతున్నారు. రాష్ట్రంలోని 40శాతం చిన్న, మధ్యతరగతి పరిశ్రమలకు యజమానులు మహిళలే. జాతీయ సగటు కన్నా రెట్టింపుతో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచింది.*




# రక్తచరిత జాడలు

- కాంగ్రెస్ చేతికంతా గతకాలపు రక్తపు మరకలే
- తెలంగాణకు నెత్తురు పులిమిన అరాచకీయం
- అధికారం, రాజకీయ అవసరాల కోసం అల్లర్లు
- కన్నీళ్లు, కర్ఫ్యూలతో గడిచిన చీకటి రోజులెన్నో..
- కొత్త ప్రభాకర్‌రెడ్డికి కత్తిపోట్లతో ప్రజల్లో చర్చ

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): తెలంగాణ... గత పదేండ్లుగా శాంతిభద్రతలు-అభివృద్ధి-సంక్షేమం అనే పదాలకు నిర్వచనంగా దేశవ్యాప్తంగా మార్మోగుతున్న పేరు. 13 ఏండ్ల తెలంగాణ ఉద్యమంలో లెక్కకు మించిన సిరా ఇంకు చుక్కలతో ఢిల్లీ మెడలు వంచిందే తప్ప... ఏ ఒక్కనాడూ ఒక్క రక్తపు చుక్కను కూడా నేలరాలనీయని గడ్డ ఇది. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ హడావిడి కనబడే రాష్ట్రంలో పోలింగ్ మరుసటిరోజు › 5వ పేజీలో

# దుబ్బాక బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా మద్దతు తెలిపిన ప్రజలు
- ప్రభాకర్‌రెడ్డి కోలుకోవాలని పూజలు › 4


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE — Vencobb CHICKEN — Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 per dozen | 109 | 190 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 131 | 216 |

Conditions Apply.
Issued in the interest of consumers







# బీజేపీ పాలనలో బేరోజ్‌గార్ మేళా

## దేశాన్ని నిరుద్యోగ భారతంగా మార్చేశారు

- ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని మోసం
- రాష్ట్రంలో ఉద్యోగాలు ఎత్తగొట్టింది బీజేపీనే
- పేపర్ల లీకేజీ కుట్ర బండి అనుచరుడిది కాదా?
- ఉద్యోగార్థులను రాజకీయాల్లోకి లాగొద్దు
- నియామకాలపై మాట్లాడే అర్హత కిషన్‌రెడ్డికి లేదు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ప్రధాని మోదీ యువతను నమ్మించి మోసం చేశారని, భారతదేశమే బేరోజ్‌గార్ మేళాగా మారిపోయిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశాన్ని నిరుద్యోగ భారతంగా తయారుచేసిందే బీజేపీ అని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డికి నియామకాల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో బీజేపీపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. 2014లో మోదీకి దేశప్రజలు ప్రధానిగా ఉద్యోగం ఇచ్చినప్పటి నుంచే యువతకు › 5వ పేజీలో


